## సాగర్ బోర్ వెల్స్

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 172, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 గురువారం, 07-12-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# నేడే తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి..

- తెలంగాణ ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్ రెడ్డి డిసెంబరు నేడు మధ్యాహ్నాం 1.04 నిమిషాలకు ప్రమాణం చేయబోతున్నారు. కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్‌పీ) నేతగా రేవంత్ ఎన్నికైనట్లు ఏఐసీసీ ఢిల్లీలో ప్రకటించింది.
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎల్పీ లీడర్‌గా రేవంత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ మీడియా సమావేశంలో తెలిపారు.
- డిసెంబరు 3న ఫలితాలు వెలువడిన రోజు నుంచి పార్టీ నాయకులతో, ఎమ్మెల్యేలుగా గెలిచినవారితో సంప్రదింపులు జరుపుతూ వచ్చిన కాంగ్రెస్ అధిష్ఠానం, సీఎం ఎవరనేదానిపై డిసెంబరు 5న ప్రకటన చేసింది.
- 2006లో జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికైన రేవంత్ రెడ్డి, 17 ఏళ్లలో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు.



**రాజధాని వార్తలు, హైదరాబాద్:** ఆర్ఎస్ఎస్, తెలుగుదేశం పార్టీ మూలాలున్న ఆయన కాంగ్రెస్ పార్టీలోకి రావడమే ఒక విశేషమైతే, అధిష్ఠానం ఆశీస్సులతో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడం, పార్టీకి విజయం సాధించిపెట్టడం అంతకన్నా విశేషం. తెలుగు ప్రాంతంలో దాదాపు పదేళ్ల తర్వాత కాంగ్రెస్‌కు అధికారం దక్కింది.
తెలుగుదేశం పార్టీ తెలంగాణ ఎల్పీ లీడర్ పదవిలో ఉన్న ఆయన, హఠాత్తుగా కాంగ్రెస్‌లో చేరడం, ఆ తర్వాత క్రమంగా ఎదుగుతూ పార్టీ అధ్యక్షుడి వరకు ఎదగడానికి నేపథ్యం కూడా ఉంది.

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ క్రమంగా బలహీన పడింది. ఎమ్మెల్సీల అభ్యర్థుల ఓట్ల కోసం డబ్బును ఎరవేశారన్న ఆరోపణలతో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఇక్కడి రాజకీయాలకు దూరంగా ఉంటూ ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమయ్యారు.

అప్పటికే ఎమ్మెల్సీ ఓట్ల కోసం డబ్బులు లంచంగా ఇవ్వజూపారన్న కేసులో కొన్నాళ్లు జైల్లో కూడా గడిపిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీవైపు మళ్లారు.కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నారన్న ఆరోపణలతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. దీంతో రేవంత్ రెడ్డి 2017 అక్టోబర్ 30న ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన ఆయన పట్ల కాంగ్రెస్ నాయకులు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలున్నాయి. అయితే 2018లో కాంగ్రెస్ పార్టీ ఆయన్ను ముగ్గురు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్స్‌లో ఒకరిగా ఎంపిక చేసింది.

### టీపీసీసీ చీఫ్‌గా...

రేవంత్ 2021లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. 2023 ఎన్నికల్లో పార్టీని విజయ పథంలో నడిపించారు.
అసమ్మతులకు, వర్గాలకు నిలయమైన కాంగ్రెస్ పార్టీకి అధ్యక్ష బాధ్యతలు వహిస్తూ, అందరినీ కలుపుకొనిపోయే ప్రయత్నాలు చేసిన రేవంత్, అటు అధిష్ఠానానికి కూడా చేరువయ్యారు.
కర్ణాటక తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ ఎన్నికలపై ఎక్కువగా దృష్టి సారించడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రాలు విస్తృతంగా రాష్ట్రంలో పర్యటించారు. ఈ సమయంలో రేవంత్ వారి వెంట ఉండి ప్రచార కార్యక్రమాల్లోనూ,రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో కూడా పాల్గొన్నారు.

### పార్టీలో ఏకపక్షంగా నిర్ణయాలు

తీసుకుంటున్నారంటూ సీనియర్ నేతల నుంచి విమర్శలు వస్తున్నా, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి కాగల వ్యక్తి అన్న స్థాయికి పార్టీలో రేవంత్ ప్రాబల్యం పెరిగింది.

పార్టీలోకి వచ్చిన కొత్తలోనే తాను కూడా ముఖ్యమంత్రి అభ్యర్థినేనంటూ వ్యాఖ్యలు చేసి సంచలనం సృష్టించిన రేవంత్, ఎన్నికల ప్రచారం సమయంలో కూడా తన మనోభావాన్ని ప్రజల ముందుంచారు.

"మీవాడు రాష్ట్రానికి నాయకత్వం వహించేందుకు సహకరించాలి" అంటూ కొడంగల్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. అంటే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తానే సీఎం అవుతానని ఆయన పరోక్షంగా చెప్పారు.

### ఎంఎల్‌సీ ఎన్నికలు - అరెస్ట్

2015లో తెలంగాణ శాసన మండలి ఎన్నికల సందర్భంగా టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయాలంటూ.. నామినేట్ ఎంఎల్ఏ ఎల్విస్ స్టీఫెన్సన్‌కు రేవంత్‌రెడ్డి లంచం ఇవ్వజూపారంటూ ఒక స్టింగ్-ఆపరేషన్ వీడియో సహా ఆరోపణలు రావటంతో యాంటీ-కరప్షన్ బ్యూరో (ఏసీబీ) ఆ ఏడాది మే నెలాఖరులో రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేసింది. ఆయనతో పాటు బిషప్ సెబాస్టియర్ హ్యారీ, ఉదయ్ సింహా అనే మరో ఇద్దరి మీద అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదయ్యాయి. తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయటంతో రేవంత్‌రెడ్డి 2015 జూలై 1న విడుదలయ్యారు.

### ఏబీవీపీ కార్యకర్తగా..

దాదాపు 15 ఏళ్లగా రేవంత్ రెడ్డి తెలుగు రాజకీయాల్లో ఉన్నారు. అంతకు ముందు ఆయన విద్యార్థి సంఘాల్లో క్రియాశీలకంగా ఉండేవారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఏవీ కాలేజీలో డిగ్రీ చదివిన రేవంత్ రెడ్డి,




## రాహుల్ గాంధీ ఇమేజ్ దెబ్బతిందా?

2లో..

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అనుబంధ విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో కార్యకర్తగా పని చేశారు.

### 2006లో స్థానిక ఎన్నికల్లో విజయం

సాధించడం ద్వారా రేవంత్ రాజకీయాల్లో ప్రవేశించారు. అంతకు ముందే ఆయన తెలుగుదేశం పార్టీలో సభ్యుడిగా చేరారు. అయితే, పార్టీ నిర్ణయాన్ని ధిక్కరిస్తూ ఆ యేడాది స్వతంత్ర అభ్యర్థిగా మహబూబ్ నగర్ జిల్లా మిడ్జెల్ మండలం నుంచి జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2007లో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. 2009, 2014 ఎన్నికల్లో కొడంగల్ నుంచి ఎన్నికైన రేవంత్ రెడ్డి, 2018లో మాత్రం ఆ స్థానం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో పరాజయం పాలయ్యారు. అయితే, 2019లో జరిగిన జనరల్ ఎలక్షన్స్‌లో దేశంలోనే అతిపెద్ద నియోజక వర్గమైన మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కేసీఆర్‌ను తీవ్రంగా వ్యతిరేకించి..

తెలంగాణ రాష్ట్ర ఉద్యమం నాటి నుంచే కేసీఆర్ పైనా ఆయన కుటుంబం పైనా తీవ్రపదజాలంతో విరుచుకుపడే నేతగా రేవంత్ రెడ్డికి పేరుంది. అసెంబ్లీలో గవర్నర్‌పై కాగితాలు విసిరేయడం లాంటి పనులు చేసినా అప్పట్లో ఆయనకు సమైక్యవాదుల్లో గ్లామర్ సంపాదించి పెట్టింది కేసీఆర్‌పై వ్యతిరేకతే.

కేసీఆర్‌పైనా, ఆయన కుటుంబం సభ్యులపై ఆయన పరిధులు దాటి తీవ్ర విమర్శలు చేసిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. తాజా ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అధిపతికి తానే సరిజోడు అనిపించుకునేందుకు ప్రతీకాత్మకంగా ఆయన మీద రేవంత్ స్వయంగా పోటీ చేశారని చెబుతారు.
కేసీఆర్ సొంత నియోజక వర్గం గజ్వేల్‌తోపాటు, కామారెడ్డి నుంచి అసెంబ్లీకి పోటీ చేయగా, రేవంత్ రెడ్డి కూడా తన నియోజకవర్గం కొడంగల్‌తోపాటు కామారెడ్డి నుంచి పోటీకి దిగారు.

### వ్యక్తిగత జీవితం

మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండారెడ్డిపల్లిలో 1969 నవంబర్ 8వ తేదీన జన్మించారు రేవంత్ రెడ్డి. తండ్రి అనుముల నర్సింహా రెడ్డి, తల్లి రామచంద్రమ్మ.

హైదరాబాద్‌లోని ఎ.వి. కాలేజ్ నుంచి బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రేవంత్ రెడ్డి.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దివంగత ఎస్.జైపాల్ రెడ్డి దగ్గరి బంధువైన గీతతో 1992లో ఆయన వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె ఉన్నారు. ఆమె ద్వార ఒక మనవడు కూడా ఉన్నాడు.

# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులపై సీఎం వైయస్ జగన్ ఆరా

- అధికారులతో సీఎం వైయస్ జగన్ సమీక్ష
- సౌకర్యాల కల్పనలో ఎలాంటి పొరపాట్లు రాకుండా చూడాలని ఆదేశం

**రాజధాని వార్తలు:** తాడేపల్లి : తుపాను దృష్ట్యా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులపై సీఎం జగన్ ఆరా తీశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ సెక్రటరీ ఇంతియాజ్, సీఎంఓ అధికారులతో సీఎం వైయస్ జగన్ భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా సీఎం వైయస్ జగన్ మాట్లాడుతూ.. ' బాధితులకు మంచి సదుపాయాలు అందించాలి. సౌకర్యాల కల్పనలో ఎలాంటి పొరపాట్లు రాకుండా చూడాలి. నెల్లూరు, తిరుపతి సహా తుపాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో కరెంటు సరఫరా వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి. మనుషులు, పశువులు మరణించినట్టు సమాచారం అందితే 48 గంటల్లోగా పరిహారం అందించాలి.

తుపాను తగ్గిన వెంటనే ఎన్యుమరేషన్ కూడా ప్రారంభం కావాలి. గ్రామ, వార్డు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను వాడుకుని రేషన్ పంపిణీ సమర్థవంతంగా చేపట్టాలి' అని అధికారులకు సీఎం వైయస్ జగన్ సూచించారు.

నెల్లూరు - కావలి మధ్య సగం ల్యాండ్ ఫాల్, సగం సముద్రంలో తుపాను గమనం ఉందని తెలిపిన అధికారులు.. చీరాల, బాపట్ల మధ్య పయనించి అక్కడ పూర్తిగా తీరం దాటనుందని సీఎంకు వివరించారు. తిరుపతి, నెల్లూరు జిల్లాలో తుపాను ప్రభావం ఈ ఉదయం నుంచి క్రమంగా తగ్గుముఖం పడుతోందని, ఆ జిల్లాల్లో సహాయ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. అదే సమయంలో ప్రకాశం, గుంటూరు, కృష్ణా తదితర జిల్లాల కలెక్టర్లనూ అప్రమత్తం చేశామన్నారు. ఇప్పటివరకూ 211 సహాయ శిబిరాల్లో సుమారు 9,500 మందిని తరలించినట్లు అధికారులు వెల్లడించారు.



రాజధాని వార్తలు

# విద్య ప్రాముఖ్యత

1) విద్య అనేది జ్ఞానం నైపుణ్యాలను నేర్చుకోవడంలో సహాయపడే ప్రక్రియ
2) విద్య సమాజం యొక్క ఆలోచనలను మెరుగుపరుస్తుంది ఇంకా సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి సహాయపడుతుంది.
3) ఇది సమాజంలోని అసమానతలతో పోరాడడం ద్వారా దేశం యొక్క ఏకరీతి అభివృద్ధికి సహాయపడుతుంది.
4) బోధన, శిక్షణ , పరిశోధన కార్యకలాపాలు మొదలైన వివిధ పద్ధతుల ద్వారా మనం విద్యను పొందవచ్చు.
5) కథ చెప్పడం అనేది ఒక తరం నుండి మరొక తరానికి జ్ఞానాన్ని అందించడానికి సహాయపడే విద్యా విధానం.
6) గురుకులం అనేది ప్రాచీన భారతదేశంలోని విద్యావిధానం, విద్యార్థులు గురువుల వద్ద నివసించడం ద్వారా నేర్చుకునేవారు.
7) విద్యా హక్కు చట్టం విద్యను ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కుగా చేస్తుంది.
8) విద్య జీవనోపాధిని సంపాదించడానికి , మన ప్రాథమిక హక్కుల కోసం పోరాడటానికి సహాయపడుతుంది.
9) ధనిక ,పేదల మధ్య అంతరాన్ని తగ్గించడానికి విద్య సహాయపడుతుంది.
10) ఆదాయాన్ని పెంచడం , పేదరికాన్ని తగ్గించడం ద్వారా ఆర్థికాభివృద్ధిలో విద్య కూడా కీలక పాత్ర పోషిస్తుంది.
11) విద్య జ్ఞానాన్ని అందించడానికి, తార్కిక వైఖరిని పెంపొందించడానికి, వ్యక్తి సామర్థ్యాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది.
12) విద్యావంతులైన పౌరులు ఉన్న దేశం ఎల్లప్పుడూ తార్కిక ఆలోచన ,అభిప్రాయాలు కలిగిన వ్యక్తులను కలిగి ఉంటుంది.
13) ప్రజాస్వామ్య దేశాలలో, సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుంది.
14) విద్య ఒక వ్యక్తి యొక్క భౌతిక, సామాజిక, మానసిక ,ఆధ్యాత్మిక అభివృద్ధికి సహాయపడుతుంది.
15) ఇది ఒక వ్యక్తి యొక్క సామాజిక ,నైతిక విలువలను కూడా మెరుగుపరుస్తుంది ఇంకా అతనిని మరింత సున్నితత్వం, సహనం, సహాయకారిగా మరియు సానుభూతి కలిగిస్తుంది.
16) ఇది కఠినమైన అభ్యాసం , అభివృద్ధి ద్వారా ఒక వ్యక్తి యొక్క ప్రవర్తనను సవరించి, మెరుగుపరుస్తుంది.
17) విద్య పేదరికాన్ని నిర్మూలించడంలో , సమాజంలో సమానత్వం తీసుకురావడంలో సహాయపడుతుంది.
18) ఇది ఒక దేశ పౌరుల నిర్ణయాధికార సామర్థ్యాలకు మేధోపరమైన ఛానెల్‌ని అందించే మార్గం.
19) కళలు, సైన్స్, టెక్నాలజీ తదితర రంగాల్లో అభివృద్ధి కేవలం విద్య వల్లనే సాధ్యం
20) విద్య పిల్లలను భవిష్యత్తు కోసం సిద్ధం చేస్తుంది, తద్వారా వారు అభివృద్ధికి దోహదపడతారు.

## జాతీయ స్థాయి స్కూల్ బ్యాండ్ పోటీలకు ఎంపికైన ఆంధ్రప్రదేశ్



జాతీయ స్థాయి స్కూల్ బ్యాండ్ పోటీల్లో ప్రథమ స్థానం కైవశం చేసుకున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థి బృందం

● పైప్ బ్యాండ్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం సాధించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (తాడేపల్లిగూడెం) బృందం.
● అభినందించిన విద్యాశాఖా ఉన్నతాధికారులు

జాతీయ స్థాయి స్కూల్ బ్యాండ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు (తాడేపల్లిగూడెం) బృందం ప్రథమ స్థానం దక్కించుకున్నట్లు రాష్ట్ర స్కూల్ బ్యాండ్ నోడల్ అధికారి జి.భానుమూర్తిరాజు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో (పైప్ బ్యాండ్ - బాలురు) విభాగంలో ప్రథమ స్థానం దక్కించుకున్న తర్వాత, ఆదివారం (డిసెంబరు 3న) కేరళలోని తిరువనంతపురం జీవీరాజా స్పోర్ట్స్ స్కూల్లో జరిగిన సౌత్ జోన్ జాతీయ స్థాయిల్లో పాల్గొన్నారు. అక్కడ 9 రాష్ట్రాలతో పోటీ పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రథమ స్థానం నిలబెట్టడం గర్వకారణమని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ , సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు విద్యార్థి బృందాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల కవాతులో ఈ బృందం పాల్గొనున్నారు.

ఎంటీఎంసీ కార్పొరేషన్ లో జనన-మరణ ధృవీకరణ పత్రాల కోసం ముప్ప తిప్పలు.
- కొర్రీలతో కాలయాపన
-దరఖాస్తులో తప్పులు ఉన్నాయని.... సైట్ పని చేయడంలేదని తరచూ సమాధానం చెప్పి దరఖాస్తు దారులను కాళ్లరిగేలా తిప్పుకుంటున్న సిబ్బంది.

# రాహుల్ గాంధీ ఇమేజ్ దెబ్బతిందా?

రాజధాని వార్తలు, డెస్క్: కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్,ఛత్తీస్‌గఢ్‌లలో అధికారం కోల్పోయింది. మధ్యప్రదేశ్‌లో ఘోరంగా ఓడిపోయింది. అదే సమయంలో మిజోరంలో ఒకే ఒక సీటుకు పరిమితమైంది. అయితే తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ పార్టీని ఓడించి చరిత్రాత్మక విజయాన్ని కాంగ్రెస్ సాధించింది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ ప్రచారంలో ముందుంటే, కేంద్ర మంత్రులు ఆయన వెనుక ఉన్నారు. అదే కాంగ్రెస్ విషయానికొస్తే, ఆయా రాష్ట్రాలలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రచారంలో ముందుంటే, రాహుల్ వారి వెనుక ఉన్నారు. రాజస్థాన్‌లో రాహుల్ చాలా తక్కువగా ప్రచారం చేశారు. కానీ తెలంగాణలో మాత్రం ఎక్కువగా చేశారు.

**రాహుల్ గాంధీ ఇచ్చిన నినాదాలను తెలంగాణలో తప్ప మిగిలిన రాష్ట్రాలలో వినియోగించలేదు.**




ఛత్తీస్‌గఢ్‌లో భూపేష్ బఘేల్, రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాత్ తమ ప్రభుత్వ విజయాలనే ప్రచారం చేశారు.

మధ్యప్రదేశ్‌లో మాజీ సీఎం కమల్‌నాథ్ మొత్తం ఎన్నికల బాధ్యతలను తీసుకున్నారు. తెలంగాణలో ఎన్నికల బాధ్యతలను పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి భుజాన మోశారు.

దీంతో వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు ఆయా నాయకులు నేతృత్వం వహించినప్పుడు ఈ ఓటమికి రాహుల్ గాంధీ బాధ్యత వహించాలా? అన్నది ప్రశ్నగా మారింది.

ఛత్తీస్‌గడ్‌లో ప్రజలు చాలా మంది స్థానికంగా పోటీచేస్తున్న అభ్యర్థులపై కోపంగా ఉన్నారు. కానీ వారు భూపేష్ బఘేల్‌ను చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తామన్నారు. దీన్నిబట్టి ఛత్తీస్‌గఢ్ విషయం అర్థం చేసుకోవచ్చు.

రాజస్థాన్‌లో ప్రజలు అశోక్ గెహ్లాత్ గురించే మాట్లడేవారు. వారెప్పుడు రాహుల్ గాంధీని ప్రస్తావించలేదు. తెలంగాణలో రాహుల్ గాంధీ ఎక్కువ ర్యాలీల్లో పాల్గొన్నారు. ఈ విధంగా చూసినప్పుడు ఇది రాహుల్ గాంధీ ఓటమి కాదు. ఇది ఆయా రాష్ట్రాల నేతల ఓటమి అంటున్నారు విశ్లేషకులు.

భారత్ జోడో యాత్ర ప్రభావం...
రాహుల్ గాంధీ గతేడాది సెప్టెంబరులో కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్ర మొదలుపెట్టారు. దాదాపు 137 రోజులపాటు నాలుగు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారు.

ఈ యాత్ర తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ మీదుగా సాగింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలోనూ కాంగ్రెస్ పార్టీ గెలిచింది. జోడో యాత్ర కారణంగా ఈ గెలుపు ఘనతను రాహుల్‌కు ఆపాదించారు.

తెలంగాణలోనూ కాంగ్రెస్ గెలిచింది. మరి జోడో యాత్ర మధ్యప్రదేశ్, రాజస్థాన్ మీదుగా కూడా సాగింది. కానీ అక్కడ కాంగ్రెస్ ఓడిపోయింది. కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ విజయం స్థానిక నాయకత్వం వల్లే సాధ్యమైందని రాజకీయ దురంధరులు చెబుతున్నారు.

'ద్వేషం మార్కెట్లో ప్రేమ'
రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో రాహుల్ గాంధీ కులగణన చేస్తామంటూ చేసిన వాగ్దానాన్ని స్థానిక నాయకులు పెద్దగా ప్రచారంలోకి తీసుకురాలేదు.

స్థానిక నేతలందరూ కూడా కుల సమీకరణాలు, స్థానిక అంశాల ఆధారంగా ఓట్లు పొందాలని చూశారు. దీంతో ఓటమి చెందారని విశ్లేషకులుచెబుతున్నారు.

రాహుల్ గాంధీ తప్పేమిటంటే ఆయన తన భావజాలమేమిటో స్పష్టంగా చెప్పరు. స్థానిక నేతలు రాహుల్ గాంధీ నినాదాన్ని ముందుకు తీసుకువెళ్ళలేదు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో చెప్పుకోదగ్గ సంఖ్యలో వెనుకబడిన ప్రజలకు కులగణన అంటే ఏమిటో కాంగ్రెస్ పార్టీ విడమరిచి చెప్పలేకపోయింది, దీంతో వారంతా బీజేపీతోనే ఉండిపోయారన్నది ప్రధాన విమర్శ.

### భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

-ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు
-ముక్కోటి ఉత్సవ పోస్టర్లు, ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ.

మంగళగిరి: నగరంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 22,23, తేదీల్లో నిర్వహించనున్న ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు హజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు అధికారులకు సూచించారు. మంగళవారం దిగువ సన్నిధి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ఆవరణలో ముక్కోటి ఏకాదశి వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికలను వారు ఆవిష్కరించి అనంతరం ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు మాట్లాడుతూ... ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈనెల 23వ తేదీన స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం, శంకు తీర్థానికి రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఎగువ, దిగువ సన్నిధిల్లో ఎంపిక చేసిన ప్రాంతాల్లో తాత్కాలిక క్లాక్ రూమ్ లతో పాటు యూపీహెచ్ వైద్యులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు అవసరమైన మేరకు తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ సరఫరా లో ఎటువంటి అవాంతరాలు కలుగకుండా చూడాలన్నారు. స్వామి వారి దర్శనం కోసం తరలివచ్చే భక్తులకు చాలినన్ని క్యూలైన్లతో పాటు దివ్యాంగులకు, సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల తో దేవస్థాన ఆవరణను ఎప్పటికప్పుడు ఊడ్చించి శుభ్రంగా ఉంచాలన్నారు.

RAJADHANIVARTALU.COM

# గ్రీన్ ట్యాక్స్ పేరుతో వాహనాలపై బాదుడు

● లబోదిబో మంటున్న వాహనదారులు

● గ్రీన్ ట్యాక్స్ తమిళనాడులో రూ. 200, తెలంగాణాలో రూ. 500 ఉండగా, ఏపీలో రూ.6,660 వసూలు చేస్తుండటంతో వాహనదారులు లబోదిబో అంటున్నారు.

● ముఖ్యంగా ప్రైవేట్ వాహనదారులు ఈ ట్యాక్స్ మీద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ రూపొందించిన "ఏపీ మోటార్ వెహికల్ టాక్సేషన్ సవరణ బిల్లు-2021"కు ఆ ఏడాది నవంబర్ 24న అసెంబ్లీలో ఆమోదం దక్కింది. ఆ తర్వాత వాహనాల మీద పన్నులు సవరించారు.

కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం, దేశంలోని 5-6 శాతం వాహనాల నుంచే 65 శాతం వరకు కాలుష్య కారకాలు వెలువడుతుండటంతో, వాటిని నియంత్రించడానికి పాత వాహనాలను అదుపు చేసే చర్యల్లో భాగంగా గ్రీన్ ట్యాక్స్ పెంపుదల చేస్తున్నట్టు ఆ బిల్లులో పేర్కొన్నారు.

దాన్ని అనుసరించి వివిధ పన్నులు పెంచారు. అందులో లైఫ్ టైమ్ ట్యాక్స్, షార్ట్ టైమ్ ట్యాక్స్, క్వార్టర్లీ ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్, బోర్డర్ ట్యాక్స్, కాంపోజిట్ ట్యాక్స్ వంటివి ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ పన్నులు పెంచడంతో ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరిగింది.

అధికారిక లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ ఆదాయం 2022-23 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో 39.15 శాతం పెరిగింది. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో రూ. 2,130 కోట్లు వసూలైంది. అంతకుముందు సంవత్సరం అదే కాలానికి వసూలైన పన్నుల మొత్తం కేవలం రూ.1,531.29 కోట్లు మాత్రమే. వాహనాల మీద ఏ మోతాదులో పన్నుల భారం పెరిగిందో ఈ తేడాను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఆ పన్నుల్లో కేవలం లైఫ్ టైమ్ ట్యాక్స్ ద్వారానే 38.88 శాతం మేర ఆదాయం పెరిగింది. అది 2022-23 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో రూ.1, 215.51 కోట్లకు చేరింది. అదే కాలంలో అంతకుముందు ఏడాది కేవలం రూ.875.20 కోట్లు మాత్రమే వసూలైంది.
2006 నాటి పన్నులను సవరించి కొత్త చట్టం అమలులోకి రావడంతో వాహనాలపై దాదాపుగా అన్ని పన్నులు పెరిగాయి. దానికి తగ్గట్టుగానే రవాణా శాఖ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. అదే సమయంలో వాహనదారులకు ఇది భారంగా మారింది.

**అనధికారికంగా పన్నుసవరణ ?**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రవాణా శాఖ వెబ్ సైట్‌లను పరిశీలిస్తే అధికారికంగా పన్ను సవరణ జరగలేదని కనిపిస్తోంది. చట్ట సవరణ చేసి కొత్త పన్నుల వసూళ్లు జరుగుతున్నా వెబ్‌సైట్లు అప్‌డేట్ చేయలేదు.
తెలంగాణలో కూడా గ్రీన్ ట్యాక్స్ పెరిగింది. ఏపీలో చట్ట సవరణ చేసి గ్రీన్ ట్యాక్స్‌ను భారీగా పెంచారు. ఆ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమయంలో, 2021లో నాటి రవాణా శాఖ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ రూ.408 కోట్ల అదనపు పన్నులు రాబట్టబోతున్నట్టు తెలిపారు. సవరించిన పన్నుల ప్రకారం రిజిస్ట్రేషన్ సమయం నుంచి ఏడేళ్లు నిండిన వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ పెరిగింది. 7-10 ఏళ్ల వయసులో ఉన్న వాహనాలకు క్వార్టర్లీ ట్యాక్స్‌పై 50 శాతం మేర గ్రీన్ ట్యాక్స్ వసూలు చేయాలని నిర్ణయించారు. 10-12 ఏళ్ల వయసు వాహనాలకు క్వార్టర్లీ ట్యాక్స్‌తో సమానంగా, 12 ఏళ్లు పైబడిన వాహనాలకు క్వార్టర్లీ ట్యాక్స్‌కు రెట్టింపు మొత్తంలో గ్రీన్ టాక్స్ ఉండాలని నిర్ణయించారు.

ప్రస్తుతం 16 టైర్లున్న పెద్ద లారీకి క్వార్టర్లీ ట్యాక్స్ రూ.15,400గా ఉంది. అదే ఆరు టైర్ల లారీకి రూ. 4,790 వరకూ ఉంది. దాంతో గ్రీన్ ట్యాక్స్ సగటున ఏడాదికి రూ.2,395 నుంచి రూ. 30,820 వరకూ చెల్లించాల్సి వస్తోంది.

పాత వాహనాలకు గ్రీన్ ట్యాక్స్‌తో పాటు కొత్త వాహనాలకు వాటి ఖరీదు రూ. 5 లక్షల లోపు ఉంటే ఒక శాతం, రూ.10 నుంచి 20 లక్షల మధ్య ఉండే వాహనాలపై 3 శాతం, రూ. 20 లక్షల కంటే ఎక్కువ ధర ఉండే లగ్జరీ వాహనాలపై పన్నులు 18 శాతం వరకూ ఉంటాయి.

**లారీ యజమానుల గగ్గోలు**
ఆంధ్రప్రదేశ్‌లో ఆటోలు, ఇతర సరుకు రవాణా వాహనాలతో కలిపి ఏడేళ్లు పైబడిన రవాణా వాహనాలు మొత్తం 4.17 లక్షలున్నాయి. మరో 20.31 లక్షల వాహనాలు 15 ఏళ్ల కాలం నిండినవి ఉన్నట్టు అసెంబ్లీలోనే ప్రభుత్వం ప్రకటించింది. వాటి నుంచి 2019-20లో వసూలైన మొత్తం గ్రీన్ ట్యాక్స్ కేవలం రూ. 4.85 కోట్లు మాత్రమే. కొత్త చట్టం అమలులోకి రావడంతో 2022 తర్వాత గ్రీన్ ట్యాక్స్ రూపంలో సుమారుగా రూ.50 కోట్ల పైబడి వసూలవుతోందని రవాణా శాఖ చెబుతోంది.

సుమారు 15 ఏళ్ల తర్వాత ఒక్కసారిగా పెరిగిన ఈ పన్నుల భారం మోయలేనంతగా ఉందని లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అంటున్నారు. ప్రభుత్వాలు అన్ని పన్నులు పెంచుకుంటూ పోతే తమ కుటుంబాలు నడవడం ఎలా అన్నది అంతుబట్టడం లేదని వారు వాపోతున్నారు. ఏది ఏమైన ఎన్నికల ముందు పెంచిన భారం ఓటర్ల ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు.

**క్యాబ్ ఓనర్లపై మోయలేని భారం: సంఘం**
గ్రీన్ ట్యాక్స్ భారం గురించి ప్రభుత్వానికి విన్నవించినా స్పందించడం లేదని ఏపీ ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వెల్లడించింది. ఇతర రాష్ట్రాలు గతం కన్నా స్వల్పంగా పెంచి అక్కడ వాహనదారులకు ఊరట కల్పించాయి.

కానీ, ఏపీలో మాత్రం ఏడాదికి ఫోర్ ఇన్ ఆల్ క్యాబ్స్‌కు , ఆటోలకు రూ. 4 వేలు చొప్పున, మ్యాక్సీ క్యాబ్‌కు రూ. 6,700 వరకూ గ్రీన్ టాక్స్ వసూలు చేస్తున్నారు. ఇతర వాహన పన్నులన్నీ 14 శాతం పెంచేసి, అదనంగా గ్రీన్ ట్యాక్స్ ఈ రీతిలో వసూలు చేయడం దారుణం. కిరాయిలు లేని సమయంలో ట్యాక్స్ చెల్లించలేని వారి మీద అదనపు వసూళ్లు కూడా చేస్తుండటం మరింత ఆందోళనకరంగా మారింది.
కేంద్రం మార్గదర్శకాల వల్లే పెంచాం: మంత్రి విశ్వరూప్ గ్రీన్ ట్యాక్స్ పెంపుదల ద్వారా పాత వాహనాలు రోడ్లపైకి రాకుండా నియంత్రించగలమని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని నాటి ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి ఈ బిల్లును ప్రతిపాదించిన సమయంలో అసెంబ్లీలో అన్నారు.

"గ్రీన్ ట్యాక్స్ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. ఒకటి రెండు రాష్ట్రాలు పెంచకపోవడంతో వారి మీద కేంద్రం నుంచి ఒత్తిళ్లున్నాయి.

జాతీయ స్థాయిలో విధానపరంగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ప్రభుత్వం లారీ యజమానుల సంక్షేమానికి తోడ్పడుతుంది" అని ఏపీ రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు.

### నవ్యనగరం లోని పేద, మధ్య తరగతి వాసులకు మరో శుభ వార్త.

-ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు చొరవతో పేద, మధ్య తరగతి ప్రజల శుభ కార్యక్రమాల కోసం నామమాత్రపు రుసుం తో కళ్యాణ వేదిక
- రానున్న సంక్రాంతి నాటికి అందుబాటులోకి రానున్న కళ్యాణ వేదిక

మంగళగిరి: నవ్యనగరంలోని పేద, మధ్య తరగతి ప్రజల శుభ కార్యక్రమాల నిమిత్తం నగరంలో కళ్యాణ వేదిక రూపుదిద్దుకోనుంది. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ప్రత్యేక చొరవతో రానున్న సంక్రాంతి నాటికి కళ్యాణ వేదిక నామమాత్రపు రుసుం తో అందుబాటులోకి రానుంది. నగరంలోని రాజీవ్ గృహకల్ప రోడ్డులోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానానికి చెందిన సుమారు 70 సెంట్ల విశాలమైన స్థలంలో గత కొన్నేళ్ల క్రితం గోవుల సంరక్షణ నిమిత్తం భారీ ఇనుప రేకుల షెడ్డును నిర్మించారు. అయితే ఆ నాటి నుంచి అదినిరుపయోగంగానే ఉంది. ఎమ్మెల్యే ఆర్కే , ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ల చొరవతో దేవస్థాన స్థలంలోని భారీ ఇనుప రేకుల షెడ్డుకు ఎదుట సుమారు రూ.60లక్షలతో దుకాణ సముదాయాన్ని నిర్మించి మంగళవారం వారి చేతుల మీదుగానే ప్రారంభించారు. గోవుల సంరక్షణ నిమిత్తం గత కొన్నేళ్ల క్రితం నిర్మించి నిరుపయోగంగా మారిన భారీ ఇనుప రేకుల షెడ్డును ఎమ్మెల్యే ఆర్కే దేవాదాయ శాఖ డీఈ జనార్ధన్, ఏఈ మాధవరెడ్డి లతో కలిసి పరిశీలించారు. నగరంలో పేద, మధ్య తరగతి ప్రజలు ఏమైనా శుభ కార్యక్రమాలు నిర్వహించుకోవాలంటే నగరంలోని కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్ నిర్వాహకులు భారీ మొత్తంలో అద్దెలు వసూలు చేసుకుంటున్నారని, దీంతో పేద,మధ్య తరగతి ప్రజలు కళ్యాణ మండపాల్లో శుభ కార్యక్రమాలు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు.

## ఆ బ్యాంకులో బంగారం మాయం...

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారం మాయమైందంటూ వార్తలు రావడంతో బాధితులు గగ్గోలు పెడుతున్నారు. శ్రీకాకుళం జిల్లా గార మండలంలోని ఎస్.బి.ఐ.లో ఈ గందరగోళం నెలకొంది. సుమారు 2 వేల మంది ఖాతాదారులు బంగారం మాయమైంది. దీంతో బ్యాంకు వద్దకి చేరుకొని బాధిత రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటల కోసం బంగారు ఆభరణాలను బ్యాంకుకు తనఖా పెట్టి డబ్బులు తీసుకుంటున్న ఖాతాదారులు వడ్డీతో సహా డబ్బులు చెల్లించినప్పటికీ, బంగారు ఆభరణాలు ఇవ్వకపోవడంతో ఖాతాదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు కూడా వచ్చి పూర్తి వివరాలను సేకరించారు. 60 బ్యాగుల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు ప్రచారమవుతోంది.

బ్యాంకు ఉన్నతాధికారులు దీనిపై మీడియాకు గాని, పోలీసులకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. ఖాతాదారులు ఆభరణాలపై పెద్ద ఎత్తున రుణాలను చెల్లిస్తామని తెలిపినా తమ ఆభరణాలు ఇవ్వడం లేదని ఖాతాదారులు మండిపడుతున్నారు. వచ్చే (డిసెంబరు) నెల 8వ తేదీ వరకూ ఎవరూ ఇక్కడకి రావద్దని బ్యాంకు అధికారులు చెబుతున్నారని మీడియా ముందు వాపోయారు.

వ్యవసాయ రుణం కోసం బ్యాంకులో కుదవ పెట్టిన బంగారం మాయం అయ్యిందన్న వార్త తెలుసుకున్న స్థానికులు ఒక్కసారిగా ఆ బ్యాంకు వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయం కోసం, పెళ్ళిళ్ళు పేరంటాలకోసం కుదవ పెట్టుకొన్న బంగారం ఉందా లేదా అన్న మీమాంసలో ఉన్నామని అక్కడకు చేరుకున్న ఖాతాదారులు మీడియా ముందు వాపోయారు. ప్రభుత్వ రంగ బ్యాంకులే ఇలా చేస్తే ఎలా అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు.

తమ బంగారు ఆభరణాలు తమకు ఇవ్వాలంటున్న ఖాతాదారులకు బ్యాంకులో ఆడిట్ జరుగుతుందన్న కుంటి సాకులు చెప్పడంతో ఖాతాదారుల్లో ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ కంచే చేను మేసినట్లు బ్యాంకు ఉద్యోగి ఇలా చేయడం సరికాదని, అధికారులు స్పందించి బ్యాంకుకు చెడ్డ పేరు రాకుండా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## తుఫాను బాధితులకు భోజనం పెట్టలేరా?

- తుఫాను బాధితులకు భోజనం పెట్టలేరా?
- తుఫాను పై ప్రభుత్వ సన్నద్ధతా లేదు....బాధితులకు సాయమూ లేదు బాధిత గ్రామాలలో పలువురితో నేరుగా ఫోన్ లో మాట్లాడిన టీడీపీ అధినేత చంద్రబాబు
- కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండాలంటూ పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచన
- హుద్ హుద్, తిత్లీ తుఫాన్ల సమయంలో పరిహారం పెంచి సాయం చేశాం
- పెరిగిన సాగు ఖర్చులు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నేడు పరిహారం పెంచి అందించాలి
- టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు డిమాండ్

అమరావతి: తుఫాను బాధితు ప్రజలకు తక్షణ అవసరం అయిన ఆహారం, నీళ్లు, షెల్టర్ ఇవ్వడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తుఫానుపై ప్రభుత్వ సన్నద్ధతా లేదు.

బాధితులకు సాయమూ లేదు అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మిచౌంగ్ తుఫాను బాధిత గ్రామాలకు చెందిన కొందరు ప్రజలతో చంద్రబాబు ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వ సాయంపై ఆరా తీశారు. తమకు కనీసం భోజనం కూడా పెట్టేలేదని...ప్రభుత్వ స్పందన సరిగా లేదని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు చంద్రబాబుకు చెప్పారు. తుఫాను ప్రభావంపై దాదాపు 12 వేల మంది పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులపై నాయకులతో మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో ఉన్న నాయకుల ద్వారా పలు గ్రామాల ప్రజలతో మాట్లాడారు. వారి బాగోగులు తెలుసుకున్నారు.

ప్రభుత్వం సాయం కోసం ఎదురు చూడకుండా.... పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధిత ప్రజలకు అండగా ఉండాలి అని సూచించారు. వెంటనే భోజనం, తాగునీరు అందేలా చూడాలని నేతలకు చెప్పారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు దేశం పార్టీ ప్రజల కోసం పని చేస్తుందని....ఈ కష్ట సమయంలో చేతనైన సాయం ద్వారా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ఈ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నా....చేతలు గడప దాటడం లేదని చంద్రబాబు విమర్శించారు. దీనికి క్షేత్ర స్థాయి పరిస్థితులే నిదర్శనం అని మండిపడ్డారు. ఈ స్థాయి విపత్తు అని ముందే తెలిసినా...ప్రజలను అలెర్ట్ చేయడంలో విఫలం అయ్యారని... వ్యవస్థల నిర్వీర్యం వల్లనే నేడు ఈ దుస్థితి అన్నారు.

హుద్ హుద్, తిత్లీ తుఫాన్ల సమయంలో ప్రత్యేక జీవోలతో సాయం

విపత్తుల సమయంలో రైతులను ఆదుకోవడానికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రత్యేక జీవోలు ఇచ్చి సాయం అందించాం. హుద్ హుద్ సమయంలో జీవో నెంబర్ 9 ద్వారా, తిత్లీ తుఫాన్ సమయంలో జీవో నెంబర్ 14 ద్వారా నష్ట పరిహారం పెంచి రైతులకు అండగా నిలబడ్డాం. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం లెక్కలు వేసుకోకుండా ఉ దారంగా వ్యవహరించాలి. తెలుగు దేశం హయాంలో విపత్తుల సమయంలో సాయం పెంచి ఎలా ఇచ్చిందీ....వైసీపీ ప్రభుత్వం ఎలా కోతలు పెట్టిందీ అనే విషయాన్ని నేతలకు చంద్రబాబు వివరించారు. నాటితో పోల్చుకుంటే నేడు పెరిగిన సాగు ఖర్చులు, ఇతర భారాలను దృష్టిలో పెట్టుకుని పరిహారం మరింత పెంచి ఇవ్వాలి అని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలుగు దేశం పార్టీ నేతలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

## శకునం చెప్పే బల్లి కుడితిలో పడ్డట్లుంది విజయసాయి పరిస్థితి

- **ట్విట్టర్లో నీతులు చెప్పే కసాయి గుట్టు విప్పేసిన ఐసీఏఐ**
- **క్రమశిక్షణా చర్యలపైనా స్టే తెచ్చుకున్న దిక్కుమాలిన బతుకెందుకు సాయి రెడ్డి?**
- **బొండా ఉమామహేశ్వరరావు**

అమరావతి: మిస్టర్ విజయసాయిరెడ్డీ, అలియాస్ ఏ2 ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నీపై క్రమశిక్షణా చర్యలకు సిద్ధపడితే ఎందుకు తేలుకుట్టిన దొంగలా దాక్కుంటున్నావు. ప్రతి రోజూ, ప్రతి పూటా ట్విట్టర్‌లో రెట్టలు వేస్తూ చంకలు గుద్దుకునే నీవు అక్టోబర్ 23న జారీ చేసిన నోటీసులపై ఎందుకు నోరు మెదపకుండా ఉన్నావు? గతంలో అరబిందో, హెటిరో, రాంకీ, దాల్మియా సిమెంట్స్‌తో క్విడ్ ప్రో కో ద్వారా జగతిలోకి వేల కోట్ల ముడుపులు మళ్లించి జైల్లో కూర్చున్నావు. చార్టర్డ్ అకౌంటెంట్‌గా నీవు చేసిన ఉల్లంఘనల నుండి ఎంతగా దారి మళ్లించే ప్రయత్నం చేసినా..

ఐసీఏఐ డిసిప్లినరీ డైరెక్టరేట్ నీ బండారం మొత్తం బట్టబయలు చేసింది. వీటితో పాటు జగతి పబ్లికేషన్స్ విలువ మదింపుపై డెల్లాయిట్ ఇచ్చిన నివేదికలోనూ నీ చేతివాటం బయటపెట్టింది.

మరోవైపు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా వ్యాపారాలు చేసుకోవాలంటే జగతిలో రూ.5 కోట్లు పెట్టుబడి పెట్టాలని జయలక్ష్మి టెక్స్టైల్స్ అధినేత కన్ననన్‌పై, ఎన్నారై మాదవ్ రామచంద్రపై తెచ్చిన ఒత్తిడులపైనా నీ ప్రమేయం గురించి ప్రస్తావించింది. చార్టర్డ్ అకౌంటెంట్‌గా ఉంటూ ఆ వృత్తికి అన్యాయం చేశావు. పార్లమెంటు సభ్యుడిగా ఉంటూ ఆ హోదాను దుర్వినియోగం చేస్తున్నావు. అయినా ఇంకా నీతులు వల్లించడం, సుద్దులు చెప్పడం ఏదైతే ఉందో అని న:భూతో న: భవష్యతి. ప్రతి విషయంపైనా ట్విట్టర్లో రెట్టలు వేసే నీవు..

ఈ వ్యవహారంపై కూడా స్పందిస్తావని, కోర్టుల్లో స్టేలు కాకుండా విచారణకు హాజరై దోషిగా తేలి నీ నిజాయితీ బయటపెట్టుకుంటావని ఆశిస్తున్నాను.

## మౌలిక వసతుల ఆధునీకరణ ప్రారంభం

- **జ్యూయలరీ పార్క్ లో మౌలిక వసతుల ఆధునీకరణ ప్రారంభం, వీరపనేని గూడెంలో ఇండస్ట్రియల్ పార్క్ మౌలిక వసతుల ఫేజ్ 3 పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**
- **కృష్ణాజిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాల కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు.**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** మచిలీపట్నం :కృష్ణాజిల్లాలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) ఆధ్వర్యంలో రూ.8.17 కోట్ల వ్యయంతో (భారత ప్రభుత్వం 5.07 కోట్లు, ఏపీఐఐసీ 3.10 కోట్లు) మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామంలో జ్యూయలరీ పార్క్ లో మౌలిక వసతులు ఆధునీకరణ పనులు ప్రారంభోత్సవం, గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంలో రు.14.70 కోట్ల వ్యయంతో (భారత ప్రభుత్వం రు.10.29 కోట్లు, ఏపీఐఐసీ 4.41 కోట్లు) ఇండస్ట్రియల్ పార్క్ ఫేజ్ 3 మౌలిక వసతుల అభివృద్ధి పనుల శంకుస్థాపన రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ గా నిర్వహించగా, ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎమ్మెస్ నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు, డి ఆర్ ఓ పెద్ది రోజా, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సీతారాం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్. వెంకట్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా, జువెలరీ పార్క్ ప్రతినిధులు జితేంద్ర తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు అరెస్టుకు రివెంజ్ తీర్చుకున్న గ్రేటర్ హైదరాబాద్ సాఫ్ట్ వేర్,హార్డ్ వేర్ బ్యాచ్...

అందుకే టీడీపీ సపోర్ట్ చేసిన కాంగ్రెస్ కు ఒక్క సీట్ కూడా గెలిపించకుండా BRS కు గంపగుత్తిగా వేశారు

1. కూకట్పల్లి TRS మెజార్టీ : 70387
2. శేరిలింగంపల్లి : 46552
3. కుత్బుల్లపూర్ : 85576
4. అంబర్ పెట్: 24537
5. జూబ్లీహిల్స్ : 16000
6. ఖైరతాబాద్ : 22010
7. %హదీ% నగర్ : 22305
8. మల్కాజిగిరి : 49530
9. మేడ్చల్ : 33419
10. ముషీరాబాద్ : 37797
11. పటాన్ చేరు : 7091
12. రాజేంద్ర నగర్ : 32096
13. సనత్ నగర్ : 41827
14. సికింద్రాబాద్ కంటోన్మెంట్ : 17169
15. ఉప్పల్ :49030

ఖమ్మం లో పొంగులేటి ప్రభంజనం

నల్గొండ లో కోమటి రెడ్డి బ్రదర్స్. ఉత్తమ్ కుమార్ రెడ్డి లా జోరు...

వెరసి 10యేండ్ల పాలన మీద ప్రజలకు ఉన్న వ్యతిరేకత కెసిఆర్ ఓటమి కి కారణం

మేము ఓడించామ్ అని చెప్పుకొనే బ్యాచ్ కి అంకితం

Buy 2 bedroom 2 bath apartment in Mangalagiri at just INR 35 lakhs. call for more information - 9440662699




### తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎంపికైన ఎనుముల రేవంత్ రెడ్డి గారికి నా అభినందనలు

– నందమూరి బాలకృష్ణ

తెలంగాణ రాష్ట్ర ద్వితీయ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న ఎనుముల రేవంత్ రెడ్డి గారికి శుభాకాంక్షలు. ప్రజా సేవ పరమావధిగా రాజకీయాల్లో అంచెలంచెలుగా రేవంత్ రెడ్డి ఎదిగారు.

తెలంగాణ ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా వారి ఆకాంక్షను నేరవేర్చాలని మరియు అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధిపదంగా ముందుకు పోవాలని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రి మీ పాలన మార్క్ తో తెలంగాణ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నాను.



S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
డా.యం.ఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
9394139239
8143444459

- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్
001-2489965595

- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment, Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan